UNIVERSAL
LIBRARY
OU_204985
UNIVERSAL
LIBRARY

**OSMANIA UNIVERSITY LIBRARY**

Call No. T81.6 L19T. Accession No. T4298

Author [illegible]

Title [illegible] 1954

This book should be returned on or before the date last marked below.

# తెరువరి

రచయితః

చివలువారి లక్ష్మీనరసింహాచార్యులు

విజయకార్తీక పూర్ణిమ

సిరిపురం.

మునగాల పరగణా

సర్వస్వామ్య సంకలితము] [వెల 0—4—0

## అంకితము

నాకు మిత్రులును

అత్యుదారస్వభావులునగు

శ్రీ కొప్పు వాసుదేవమూర్తి,

శ్రీ రావిరేల నారాయణరావుగార్ల కరకమలములందు

# తొలి పలుకు

శ్రీ భగవానుని దివ్యానుగ్రహమున తమఃప్రకాశములు సుఖ దుఃఖములు మొదలగు ద్వంద్వములచే పరస్పర సమాశ్లిష్టమగు నీలోకమునందలి అనివార్యమగు శత్రుశక్తుల యాక్రమణమునుండి బయల్పడి తమ లక్ష్య సిద్ధికై యోగ మార్గమున పయనించు ధీరులగు విజ్ఞుల సాహచర్య సేవనము వలన నేకొలది జ్ఞానము లభించె, నయ్యది ఆధారదండముగ ముక్తిమార్గమున పయనించు "తెరువరి" ని నేను. నాయీ మానవజీవిత స్వప్నమునందు నేసమయమున నేయేదరిశనములు గలిగెనవి నాకొలదిపాటి సాధనమునకు నిదర్శనములు. వినిశ్చితమగు నాధ్యాత్మికాభివృద్ధిని అదృశ్యులగుశత్రుశక్తులు తమవైర నిర్యాతనమునకై సంతతము ఎదుర్కొన ప్రయత్నించుననుటకు నాగడచిన జీవితమునందలి అనేకసంఘటనలు నిదర్శనములు. అయినను దైవకృప నాకు తోడైయుండ చివరకవి పరాజితములైనవి.

గంభీరమగు నచంచలత అప్రధృష్యమగు స్థైర్యము, అమితమగు శాంతి గలిగినచో తప్ప నెరుగశక్యముగాని ఈశ్వరేచ్ఛను వ్యర్థవచనములచే బధిరమగు లోకమునందెట్లు వినవగునని తపించి తపించి, వినిద్రాణమైయున్న సమస్త శక్తులతో అజ్ఞానాంధ తమోవృతమగు హృదయముతో నిస్స

హాయుడనై యున్న నాకడకు విద్యుల్లతా సదృశమగు కాంతితో సజలజలధరధ్వాన గంభీరమగు నొక పిలుపు వినవచ్చెను. అది నాకర్ణములందిట్లు పలికెను. ''ఒక వస్తువున్నది, దానికై మేలుకొని దానికై జీవించుట అర్థము, అది ప్రేమ.'' అని యుపాంశవాద మొనర్చెను.

చీకటియందు అల్లాడుచు అజ్ఞాతమగు వస్తువును వెదకెడి అంధునివలెనున్న నాకన్నుల ఎదుట నేదియోతళుక్కుమని స్ఫురించెను. తోడనే ఒక కాంతిమయ వృత్తమునుండి అమృతము వర్షింపసాగెను. అదియే ప్రేమ యొక్క కాంతి వృత్తము. తోడనే పరమచేతన (పురుషుడు) యొక్కయు దాని నావిష్కరించు జడముయొక్కయు పరమావధులకు నైక్యము సంఘటిల్లెను.

నామనోభూమిక కవ్వల చైత్యకక్ష్యయందు నేయే దరిశనములు గలిగె నయ్యవియే యిందలి కాశ్యపి, రమ, ముక్తి మొదలగు శీర్షికలలోని పాత్రలు.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

ఇట్లు,

గ్రంథకర్త.

# మహాకవుల యభిప్రాయములు.

కవిసామ్రాట్

విశ్వనాథ సత్యనారాయణగారు,

విజయవాడ.

శ్రీ చివలూరి లక్ష్మీ నరసింహాచార్యులుగారి 'తెరువరి' యను గేయనాటిక చదివితిని. ఈ గ్రంథము కవిగారియొక్క పాండిత్యము, భావనాశీలత, ఆముష్మికభావము, సుకుమార కవితాశక్తి; యిన్నింటికి నిదర్శనముగానున్నది.

వీరికి బరమేశ్వరుడాయురారోగ్యైశ్వర్యములొసంగుగాక.

ఇది వ్యంగ్యనాటకము.

భావించినకొలది దీనియందు రసముప్పతిల్లును.

విశ్వనాథ సత్యనారాయణ.

23—11—54.

శ్రీ పింగళి లక్ష్మీకాంతకవిగారు

విజయవాడ.

శ్రీ చివలూరి లక్ష్మీ నరసింహాచార్యులుగారు రచించిన "తెరువరి" అనెడి గేయనాటిక చదివిచూచి మిక్కిలి సంతోషించితిని. గంభీరమైన ఆధ్యాత్మికార్థముతో రమణీయమైన శైలితో, ప్రసన్నముగనున్న ఈరచన ఎల్లరకు నాదరపాత్రమగునని నానమ్మకము.

పింగళి లక్ష్మీకాంతం.

22—11—54

## శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు,
## వి జ య వా డ.

శ్రీ లక్ష్మీనరసింహాచార్యులుగారు రచించిన తెరువరి అను గేయనాటికను వినియు చదివియు ఆనందించితిని. ఈ నాటిక గంభీరభావసంభరితమైనది.

కవి రసభరితహృదయుడు. కావున నీతడు తనకై తను రసహ్రిద మొనరించును.

ఉదాత్తమైన భావోద్రేకమున కళోపాసకుడు తన్ను దాను మరచును. సౌందర్యసందీపితమైన దృశ్యమునవలోకించి నపుడును, పృథ్వీరంగముపై వివిధ కుశీలవులై గోచరించు సుఖదుఃఖములను పరిశీలించినపుడును ఈతని హృదయము చలించును. ఉత్తాల తరంగములై భావములందుద్భవించును. తన్మయత్వమునంది సముచితస్వరయుక్తములైన పదసము దాయమున, వానినాతడు వ్యక్తీకరించును. అర్థగౌరవమున కనుకూలమైన మాటలనే అతడేరును. ఔచిత్యమునుపాటించి వ్యంగ్య వైభవమును గుర్తెఱింగి రసానుభూతి ననుసరించి, యమకగమకముల నెఱిగి, పూలపానుపుపై పసినిసుగునుంచు నట్లు మనోహర శయ్యయందు సౌందర్యోపాసకుడు తనయుదా రాశయములను వాఙ్మయ శయ్యయందు జేర్చి మురియును.

శ్రీ నరసింహాచార్యులుగారు ఈరీతి యుపాసకులు నైసర్గిక ప్రతిభగల మహనీయులు. సౌందర్య శోభితమైన ప్రకృతి వీరియంతరంగమును భావభరిత మొనరించెను. ప్రకృతి శోభను అనిర్వచనీయమైన కౌశలముతో వీరుచిత్రించిరి. వాణీవీణావినిర్గత గానలహరివలె, వీరి గేయ సముదాయము, శ్రోతలకమందానందము గూర్చును. వీరి హృదయకుహరమునగల కవితా గంగోత్తరినుండి పుణ్యభావ బంధురములైన కృతులు బహుళముగా నుదయించు నని విశ్వసించుచున్నాను.

జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి.

24—7—55, విజయవాడ.

# తెరువరి

ఈవిజన తీరాల కేలగొనివచ్చితివి
నావికా పడవ నెటు నడిపితోయీ

యుగ యుగాల్గడచెనే యువకుడిటు పయనించె
ఈశూన్యతటములో హో భయంకరములౌ
ఇలుసేరగా నెట్లు గలుగుదుము మెలగుదుము

చీకటులు మలినమై నాకలోకమ్మంటె
శూన్యావకాశమ్ము చోద్యమై విస్తరిలె
ఏసహాయము లేదు పలుకువారలు లేరు

చీకటి సముద్రాన గుడుసుళ్లువడె నావ
ఇలుసేరగా నెట్లు గలుగుదుము మెలగుదుము

ఏటికి గొనివచ్చితో నావికా
ఎంతపారబడి తెచ్చితో.

తరళమౌ జలములో తరయుగారాదు ఫే
నిలము విషదిగ్ధమై నిలకు లంఘించెదుః

తీరాన బడబాగ్ని ఘోరమై వ్యాపించె
మలిసంజకాంతిలో మాసె దిక్కులునాల్గు

తలజూపె దా భయంకర విభావరి యొందు
ఎటువోవు దేమిసేతు నావికా ఏటికిటుగొనివచ్చితో

నావికుడు

చిరునవ్వునవ్వింది చెలియతూరుపు కన్నె
ముత్యాలు వర్షించెరా తెరువరీ రతనాలు గురిపించెరా
చిరునవ్వు వెన్నెలజ్జెలగి దిక్కులచ్చౌకి
చెలువముల విరజిమ్మె దివ్యజ్ఞానపు కలువ
పూవులే వికసించెరా తెరువరీ తావులే వెదజల్లెరా
పవలెల్ల గడపితివి అదమరచి నిద్రించి
పయనమ్ము సాగింపరా మేలుకొని
ప్రియుని జాడల వెదుకరా

ఉదయించె మంగళారుణ మహోజ్వలరేఖ
కనిపించె దివి నవ్యకల్ప భూరుహ శాఖ
పలికె నొక కొదమ రాచిలుక తీయని పలుకు
అలసించెద వేలరా తెరువరీ పయనమ్ము సాగింపరా

నీహృదయ వేదన జ్వాలా స్ఫులింగాలు
ఈవినీలాకాశమున నెగడు తారకలు

నీ హృదయ వీణావినిర్గత మృదుధ్వనుల్
నింగి నొరసెడు దివిజ గంగాతరంగాలు
అలసించెద వేలరా తెరువరీ పయనమ్ము సాగింపరా

నావికుడు

వచ్చిందిరా పిలుపు వచ్చిందిరా
నగపుటురులను దవిలి దగజెంద నేలరా
పలుకుపలుకున తేన లొలుక తూరుపుకన్నె
తొలకరించిన మెరుముతో స్వాగతమ్మిచ్చె
కలగుండు వడ నేలరా వేగమె కమ్ము పయనము తెరువరీ.

గంగానదీ జలతరంగాల ధ్వనులలో
శ్రుతులు గలిపిన మేటి ఋషుల గీతాలలో
కలమర్మముల నెల్ల కాకలీ ధ్వనులతో
మంచుమల తలయెత్తి మరి గాన మొనరించె
కలగుండువడ నేలరా వేగమెకమ్ముపయనము తెరువరీ

తలిరు జొంపములందు కులుకు పూమొగ్గయటు
మంచు తెర జీల్చి ఏతెంచు రవికిరణమటు
కలువపూవటు వెల్ల నెలతరంగమునట్లు
పిలుపొకటి వినిపించెరా తెరువరీ వలపు తరగల దేల్చెరా!

సంసృతి స్వప్నమంతమునంటె మేలుకొని
దివ్యజీవన కళారాగమ్ములంతంత

విశ్వమే హసియించెరా ఆకసము
ముత్యాలువర్షించెరా!

మంచుతో కరిగి రాణించు శశికళలందు
అంచితంబుగ గలసి ఆకాశమున కెగసి
రిక్కతండములోన రిక్కనై మెలగుదున
పువుటెడద మకరంద నవసురభిళాహ్వాన

మంది కోభ్రమరమై తొలిసంజ కెంపులో
ప్రభుహృదయ వీణాధ్వనులతోడ శృతిగలిపి

నేగానమొనరింతునా నావికా స్వర్గంగ విహరింతునా
కుసుమిత వనాంతర ప్రశమితోష్ణద్యుతుల్

చిరుగాలి కెరటాల గరగి చను వాసనల్
మౌనముద్రాలంకృతోగ్రాలు శిఖరాలు

సంగీత మధురిమల పొంగు సరిదంతరాల్
ఆలోక మాలోకితము జేయునా.

అరవిరిసి చిరునగవు లందించు కోరకము
పసిడితీవియవోలె మిసిమి జెందెను మెరుము
తీరాల నొరసికొని పాఱు కలకలమంచు

క్షీరవాహినికి నిరు తీరాల మెరయు సం
ధ్యారుణచ్ఛవిలోన తానమాడెడి దేవ
తా రమణిలాస్య శృంగార వీథులలోన

కరిగిచను హృదయాల కమ్మందనాలతో
ఆలోక మాలోకితమ్ము గాదా.

తెరువరి

ఎవరో హో పిలుచువార లెవరో హో
నింగినిలిచి పిలుచు వార లెవరో హో

పలుకులందు పులకండము
లోలుక నొడలు జలదరించె ॥ఎ॥

ఈ య ప స్వ రం పు టోరు
గాలిలో వినబడదు కొంత

విసువు పుట్టె కసి వచ్చెను
నుసురుసు రనిపించె నహో, ॥ఎ॥

శృంగముల హారములతో
మంచు మేలి ముసుగులతో
దివిజగంగ తానమాడి
తేజరిల్లు దేవకన్యయో ॥౧॥
వచ్చుచుంటి వచ్చుచుంటి.

ఆహ్వానము

తడయనేల రారమ్మిదె

తెరువరి

విసముగ్రక్కు పరిసరాల
నుసురుసురనిపించె నహా
ఈభయంకరాట్టహాస
తుముల శబ్దములలోపల
ఒక నిముసము నిలువలేను
నిలిచి గాలి పీల్చలేను
కనలి నాలుకలు గోరుచు
పడగలెత్తె చిలువ రేడు
దారి కడ్డమై నిలిచెను
బుసలు పెట్టె కసి మీరగ
నిలువలేను పలుకలేను : ॥౨॥

నింగి తళుకుమని మెరయుచు
నంతలోన మూసికొనియె

తెరువు గానిపింపదునా
దరికి జేర చిలువ రేదు
నిలువలేను పలుకలేను
నిలిచి గాలిపీల్చలేను
వచ్చుచుంటి పచ్చుచుంటి.

ఆహ్వానము

తడయ నేల రారమ్మదె

తెరువరి

అల్లదె మాయా జవనిక
లల్లనల్ల విచ్చికొనియె
కానుపించె జ్ఞాన సూర్య
కాంతులదె శుభోదయమై

## నిర్వాణము

వినవచ్చినవి దివ్య వచన మనోహర వాక్కు-
లిన సుధాకర తేజముల నొప్పు రూపాలు
కనవచ్చినవి మెల్ల కాంతి సంద్రపు తరగ
లం బరవి చుంబితములౌ సుధాభంగాలు
ప్రణవనాదమొ పాంచజన్య నాదమొ నవ్య
మై భవ్యమై శ్రవోయుగళి కింపును గూర్చె
తళుకుమని మెరయుచంతనె మాయమైపోవు
పరమ వైఖాన సాధిష్ఠిత విమానముల్
రమ్య వీణాక్వాణ తరంగిత గిరి గుహాం
తర గాన మగ్న కిన్నరకిన్నరీమణుల్
అరుణపల్లవ సమాశ్లిష్ట వల్లీయుత
పుష్పితా కల్ప కల్పక వృక్ష సంతతుల్
కరిగిపారినవి బంగరు కొండ శిఖరాల
నురుగులై శశికాంత శిలలు పెంపెసలార
అలోల కల్పకా నోకహపు శాఖలం
దందరాల్చెను సుమవితానముల నూనముగ
వినవచ్చె నేమి నిస్వనము దూరాలలో
స్పందించె హృదయమానంద సుషమాభూతి

తెరువరి

**శాంతి** సంద్రపు తరగలా నావికా
శాంతితరగల నురుగులా

దేవకన్య

ఇంతలో పారిజాత ప్రసూన గంధ
వాసితంబగు మలయ మారుత తరంగ
మొందు మస్తిష్కముం జొరి ముదముగూర్చె
దివ్యమహిళా సమాయాత దీప్తమై వ
ధమ్ము రంజిలె నల సుధాంధ సవిలాస
చాతురులు మీర మహిళావతంస మొందు
కనుల కెదురుగ మెల్లసాక్షాత్కరించె
తర్కజాలమట్లు దవరారె ముంగురుల్
అమృతాంశు ఖండమట్లు నొసలు
త్రివళి త్రిగుణములకు దీటుగా జ్ఞాన వి
జ్ఞానములను రోడ యుగళి వొలిచె

తెరువరి

ఎవ్వరీమెయొ ఎవరీమెయో భవాబ్ధి
తరళ గరళ తరంగమో అమరజీవ
నోర్మిమాలల జిందిన శిశిరకణమొ
మధుమయానంద నిశ్వాసమార్గమెల్ల

రుద్ధమై ఛనె విపుల మస్తిష్కసీమ
చలతమౌ సౌఖ్యవిశ్వాస కలనమెల్ల
సురిగిపోవునో నా పురోగమనమెల్ల
నూనమౌనొ ప్రత్యావర్తనంపు సరణి
దోచె సహియింపరాని వహింపరాని
పరిసరాల్ భారములు నొక్కపరి మదీయ
దివ్యజీవనమై హాయసమున ధూమ
కేతువులవలెదోచె నిర్హేతుకముగ
ఎవరిమూలాన భవపాశ బంధనముల
చిక్కి సుడివడి జీర్ణమశ్వద్ధ పర్ణ
సదృశముగ లోకలోకాలు దిరిగినాడ

తారకల కాంతి రజ్జువుల్ధరణిచేత
నముల బంధించు నెచట విన్నాణమొప్ప
భాగ్యపాశ నికృంతన భవదివ్య
కర్మలచ్చోట గొనసాగె క్రమముమీర

భోగములమీది విముఖతఁ భోగ్యమైన
రమ్య నిర్వాణ సుఖముల రంజితంబు
లైన నిచ్చోటులను పురుషోప భోగ్య
హేతువులు స్త్రీలె ... ... ...

చెలియరో నిన్ను గనినంత తెలియవచ్చె
ప్రాక్తనపు కర్మ బంధముల్ప్రోలగు మనిన
ఆమె యిటులను ఐహిక వాసనా ప్ర
లుబ్ధమగు ధీవిశేషాన లగ్నమైన
వాసనలు నీమనంబున వాసిమీర
నణగి యున్నసట్టులె దోచునట్లెదోచు
రమ్మసోదరా నీ చిరంతనపు సుకృత
దుష్కృత ఫలసంచయములు నశించె రమ్మ
ఉదయరవితోడ నుపమయౌవపువు దాల్చి
పరిశీలింగాంచితివి దివ్యభావ మధుర
విధి ననూన కల్యాణ సౌభాంగణముల
ఉపనిషద్భాలలంగూడి యూగుమయ్య
సత్యసూర్య ప్రకాశము సాంద్రతరము
దివ్య వైకుంఠవని విహరింపుమయ్య

కాశ్యపి

వివిధ వర్ణ సమాకీర్ణ విలసితంబు
లైన కాంతి తరంగంబు లాకసమున
దోచె కాంచితి నాదు జీవిత నిశీధి
ప్రథమసూర్యోదయంబగుపగిది గాగ
అభ్రపథమున రాణించు చల్లనల్ల

స్వర్ణ పక్ష విక్షీర్ణావకాశములను
వెలగి కాంతిలజేయుచు సితసరోజ
పత్ర యుగళంబు బోలిన నేత్రములను
విప్పి నాదెస చూడ్కులు విరియునట్లు

గాంచుతన్మూర్తి రచియించె కనకమయము
లైన పరివేషములను తరంగితము ధ్వనిత
మైన ఆగమనమె దానరిష్ట నేమి
యగుచు దనరారె తార్క్ష్యుండటంచు మనము
లో వినిశ్చయమయ్యె కల్లోల భయద
మా భవార్ణవమింకింపజేయ పక్ష
చలితమా వాయువే చాలియుండ నాదు
జన్మజన్మాంతరీణమా కర్మ సంచ
యముల తత్కాంతి లవలేశమే నశింప
జేయ జాలునటంచని తెలచినాడ

ఈతడే గ్రీష్మమున భానుడట్టులమృత
మును హరించును వర్షాగమమున వరుణు
డట్లు దేవతలకు పంచియిచ్చు నితడె
పుండరీకాక్షములతోడ పుడమియెల్ల
గలయజూచుచు బోవునాకాశవీధి
నితడె వహియించు సకలమ్ము సతతమితని

చేతనాకృష్టమగు చేతనముల చేత
నమ్ము లీతడె హిరణ్మయ రథమ్ము విష్ణు
వునకు నమృతంబు మర్త్యత్వమితడె యగును.

స్వాగతము

స్వాగతము నీకు రమ్ము సుస్వాగతమ్ము
గిరిగుహాంతర సీమల కరిగి వెతకి
పొందగా రాని రత్న సముచ్చయముల
ప్రాప్త మొనరించుకొని పరివర్తన క్ర
మమ్ము సఫలమ్ముగా నేరికొమ్ము లెమ్ము
తనర బొందితి చిరవాంఛిత ప్రభాత
రమ్య హరికాంతి వలయ విక్రాంత మధుర
మధుర సప్లావితంబైన మందిరములు
సమయ సామ్య ప్రవాహితాశా వికీర్ణ
అమృత వాహిని కలకలస్వని తదీయ
తీరజానంద వృక్ష వాటికలలోన
నురక విహారింపుమా ఘోరనారకీయ
బాధలంబడి క్రుంగి కృశించి పుట్టి
గిట్టి మరల జనించి సంక్లిష్టభవము
తరణ మొనరించితివి... ... ...

## రమ

సంసరణవార్ధి మాయా విషాంతరమున
మంగళ రహస్య రత్నమ్మనంగ దోచె
అమృతలక్ష్మి సరస్వతి నామెయంగు
ళీ మృదుల స్పర్శమున నల్ల క్వణితమైన
విశ్వ వీణా వినిర్గత రాగమాధుర
మధుర సప్లావితంబైన హృదయములను
ఆమె సుకుమార బాహువల్లరులలోన
పరిమళించెడు నమృతత్వ భవ్యపుష్ప
వాసనలజొక్కి రమియించు సూరిగణము
మృత్యు భీకరవదనజిహ్వాకలకైన
కరుణ మధువు గ్రోలగ జేయుదృక్ప్రసార
మద్రి శిలలకు దుల్యమౌ హృదయములను
బత్తి జొటిపించి కరిగించు హాస్యరేఖ
అలినీలకుంతలంబుల చీకటులలోన
నిండు జాబిల్లినా నెగడొందు మోముపై
చిరునవ్వు వెన్నెలజ్జెలగి దిక్కులబ్రాకి
దివ్యకాంతా శుచిస్మితి పుంజములతోడ
చెలిమి నెరపుచు (శ్రీ) వికుంఠావకాశముల

చిరునామా

## సి. హెచ్. లక్ష్మీనరసింహాచార్యులు

మునగాల పరగణా

సిరిపురం. P. O.

(వయా) జగ్గయ్యపేట.

కృష్ణా డిస్ట్రిక్ట్

బాపూజీ ఆర్టు ప్రింటర్సు, జగ్గయ్యపేట.